ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి

మహారాణిపేట: పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునేఠా ఆదేశించారు. స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల పోలింగ్, ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల సాధారణ, వ్యయ పరిశీలకులు, సంబంధిత అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో జీవీఎంసీ, పరిషత్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని, పోలీసు, జీవీఎంసీ, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని కలెక్టర్ ఎం. అభిషేక్ కిశోర్ తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. కలెక్టర్ చాంబర్ నుంచి జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏడీసీలు రమణమూర్తి, వర్మ, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

జీవీఎంసీ ఎన్నికలకు పటిష్ట భద్రత

ద్వారకా నగర్ : జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో నగరంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. పోలింగ్ నవంబర్ 1న, ఓట్ల లెక్కింపు నవంబర్ 3న జరగనున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు, సిబ్బంది కేటాయింపుపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో నిరంతర నిఘా, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, అవసరమైన చోట స్ట్రైకింగ్ ఫోర్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను పోలీస్ ఎస్కార్ట్‌తో స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభపెట్టడం, బెదిరింపులు, దొంగ ఓట్లు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసినా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. సమస్యలు ఎదురైతే 112 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 0891 2565454కు సమాచారం ఇవ్వాలని కోరారు.

VEHICLE FOR SALE

Vehicle no.	Make	Model
AP35X9552	TATA ACE	2016
AP37TD-8339	MAHINDRA SUPRO MAXI	2017

Contact: 9849981250, 9959091811
SHRIAM FINANCE LIMITED

స్వతంత్ర నాయకురాలా? కీలుబొమ్మా?





మహా విశాఖ నగరాన్ని నడిపించే ప్రథమ పౌరురాలు ఎలా ఉండాలి? స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే ధీరత్వంతో ఉండాలా.. లేక ఇతరుల చేతుల్లో కీలుబొమ్మగా మిగిలిపోవాలా? జీవీఎంసీ ఎన్నికల మేనిఫెస్టో ఆవిష్కరణ వేదికలపై దృశ్యాలే ఈ ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఇస్తున్నాయి. టీడీపీ, వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థుల తీరుతెన్నులను ప్రతిబింబిస్తున్న రెండు ఫోటోలు ఇప్పుడు విశాఖ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. టీడీపీ మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణి పరిస్థితి చూస్తే రేపు ఆమె గెలిచినా పెత్తనమంతా పక్కన ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలదేనని తేటతెల్లమవుతోంది. వేదికపై అగ్రనేతల ఆధిపత్యం మధ్య ఆమె ఒక సాధారణ కార్యకర్తలా మూలన నిలబడాల్సి వచ్చింది. రేపు అధికారంలోకి వస్తే ఆమెకు ఎలాంటి స్వేచ్ఛ ఉంటుందో ఊహించడం పెద్ద కష్టమేమీ కాదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికి పూర్తి భిన్నంగా వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణి తన నాయకత్వ పటిమను చాటుకున్నారు. వేదికపై ఉద్ధండులైన మాజీ మంత్రులు ఉన్నప్పటికీ... ఏమాత్రం బెరుకు లేకుండా ప్రధాన స్థానంలో కూర్చొని సగర్వంగా సమావేశాన్ని నడిపించారు. నాయకురాలికి ఉండాల్సిన దర్పాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కళ్లకు కట్టారు. ఒకవైపు ఆధిపత్యంతో ఉక్కిరిబిక్కిరి చేసే సంస్కృతి.. మరోవైపు స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసంతో నడిపించే నాయకత్వం. ఈ రెండు చిత్రాలు రేపటి విశాఖ భవిష్యత్తుకు ప్రత్యక్ష నిదర్శనాలు. నగర ప్రగతిని నడిపించే అసలైన నాయకురాలు ఎవరో విశాఖ ఓటర్లే తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

- సాక్షి, విశాఖపట్నం

వైఎస్సార్‌సీపీలో బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణి

జీవీఎంసీ మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణి

మహారాణిపేట: వైఎస్సార్‌సీపీ బ్రాహ్మణులకు ఎల్లప్పుడూ అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆ పార్టీ జీవీఎంసీ మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణి అన్నారు. బీచ్ రోడ్డులోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గత సాధారణ ఎన్నికల్లో బ్రాహ్మణులను గుర్తించిన వైఎస్సార్‌సీపీ ఎంతో మందికి టికెట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. బ్రాహ్మణులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ కూడ ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైఎస్సార్ సీపీ ఎస్ఈసీ సభ్యుడు పీవీ నారాయణ మాట్లాడుతూ జీవీఎంసీలో అధికారం చేపట్టిన తర్వాత పలు నామినేటెడ్ పోస్టుల భర్తీలో బ్రాహ్మణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విశాఖ బ్రాహ్మణ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కావూరు చరణ్‌కుమార్ మాట్లాడుతూ బ్రాహ్మణులను గుర్తించి పదవులు ఇవ్వాలని కోరారు. అనంతరం మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణిని సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు జి.ప్రభాకర శాస్త్రి, నందూరి సుబ్రహ్మణ్యం, కోదూరి సుశీల, కె.రామభద్రుడు, శివ గణేష్ శర్మ, తెన్నేటి సునీల్ శర్మ, అయిలూరి నీలకంఠ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

'విశాఖను దోచుకునేందుకు టీడీపీ వ్యూహం'

బీచ్‌రోడ్డు: విశాఖ నగరంపై పెత్తనం చలాయించేందుకు ఎంపీ శ్రీభరత్, మంత్రి నారా లోకేశ్ రాజకీయ వ్యూహాలతో పావులు కదుపుతున్నారని తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ అన్నారు. విశాఖ మేయర్ ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విశాఖను దోచుకునేందుకే టీడీపీ మేయర్ అభ్యర్థి ముక్కా శ్రావణిని బరిలోకి దించారని ఆరోపించారు. ఈ ఎన్నికలు ఎంపీ భరత్ అహంభావానికి, విశాఖ ప్రజల ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటమని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా.. ఆశించిన స్థాయిలో విశాఖ అభివృద్ధి జరగడం లేదన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఎకరా భూమిని 99 పైసలకే ధారాదత్తం చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు తమ ఓటుతోనే సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తరం, పశ్చిమలోని 57, 58, 68 వార్డుల్లో తెలుగు శక్తి అధినేత బి.వి.రామ్ విస్తృతంగా పర్యటించారు. విశాఖ అభివృద్ధి, ప్రజల ఆత్మగౌరవం కాపాడాలంటే వైఎస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి వరుదు కల్యాణిని గెలిపించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు చెక్ పెట్టాలన్నారు.

మద్యానికి డబ్బులివ్వలేదని వాచ్‌మన్ హత్య!

- కర్రతో తలపై కొట్టి చంపిన నిందితుడు
- సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడి అరెస్టు



అప్పలరాజు మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

పద్మనాభం: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదనే కక్షతో ఓ వ్యక్తి వృద్ధుడిని కర్రతో తలపై కొట్టి హత్య చేసిన ఘటన పద్మనాభం మండలం రెడ్డిపల్లిలో చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ ఎం.చంద్రమౌళి తెలిపిన వివరాల ప్రకారం.. శేరిఖండం గ్రామానికి చెందిన సంగం అప్పలరాజు రెడ్డిపల్లిలోని వల్లంటి చిన్నారావుకు చెందిన సామిల్లులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రాము సామిల్లు సమీపంలో ఒంటరిగా ఉంటున్నాడు. మద్యానికి బానిసైన రాము తరచూ సామిల్లు వద్దకు వెళ్లి అప్పలరాజు, యజమాని చిన్నారావులను డబ్బులు ఇవ్వాలని వేధించేవాడు. అయితే అప్పలరాజు డబ్బులు ఇచ్చేందుకు నిరాకరించడంతో పాటు సామిల్లు వద్దకు రావొద్దని రామును గట్టిగా హెచ్చరించాడు. దీంతో అప్పలరాజుపై రాము కక్ష పెంచుకున్నాడు.

తలపై కర్రతో.. : ఈ క్రమంలో గురువారం రాత్రి సామిల్లు వద్దకు వెళ్లిన రాము.. మంచంపై ఉన్న అప్పలరాజు తలపై కర్రతో బలంగా కొట్టాడు. దీంతో అప్పలరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. సామిల్లులో పనిచేసే గుమస్తా శుక్రవారం ఉదయం అక్కడికి వెళ్లగా.. అప్పలరాజు మంచంపై రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా నిందితుడు రామును శుక్రవారం రేవిడిలో గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

జీవీఎంసీ ఎన్నికల్లో బ్రాహ్మణులకు టీడీపీ అన్యాయం

మహారాణిపేట: జీవీఎంసీ ఎన్నికల్లో సీట్ల కేటాయింపు విషయంలో టీడీపీ బ్రాహ్మణులకు తీవ్ర అన్యాయం చేసిందని వైజాగ్ బ్రాహ్మణ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కావూరు చరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నవంబర్ 1న జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి జయాపజయాలపై ప్రభావం చూపేలా బ్రాహ్మణులు ఓటు వేయాలని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. బ్రాహ్మణులంతా ఇప్పుడు మేల్కొనకపోతే భవిష్యత్తులో మరింతగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గెలిచే అవకాశం ఉన్న స్థానాల్లో సైతం టికెట్ రాకుండా కొందరు టీడీపీ నాయకులు అడ్డుపడ్డారని, స్థానికేతరులకు కేటాయించి మరింత అవమానించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం జరిగే ఎన్నికల్లో బ్రాహ్మణ ఓటర్లు విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు.

టీడీపీ కోవర్టుల భరతం పడతా

- ఎంపీ భరత్ ఘాటు వ్యాఖ్యలు

మహారాణిపేట: పార్టీలో ఉంటూ కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసే టీడీపీ నాయకులను ఉపేక్షించేది లేదని ఎంపీ భరత్ హెచ్చరించారు. అలాంటి వారి భరతం త్వరలోనే పడతానని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ 36వ వార్డులో కొంతమంది టీడీపీ నాయకులు కూటమి అభ్యర్థికి మద్దతుగా పనిచేయకుండా, ఇతర అభ్యర్థులకు సహకరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

BFO 2026 BEST FESTIVAL OFFERS SALE

నాతయ్యపాలెం గంభీరం
శివకాశి అయ్యన్ బాణాసంచా షోరూమ్
షీలానగర్: NH-5, మార్బుల్ షాప్ ఎదురుగా, నాతయ్యపాలెం, BHPV పోస్ట్, విశాఖపట్నం.
Cell: 9848359617, WHATSAPP: 7729992125
అయ్యన్ గ్రీన్ క్రాకర్స్ అమ్మబడును.
AYYAN'S GREEN CRAKERS AVAILABLE
COMPANY FRESH ITEM GENUINE RATES
BUNNY BRAND FANCY FIREWORKS
SIVAKASI'S Ayyan'S FIRE WORKS
For Rates Visit: www.vizagayyan.in
NH-5, Opp. Marble Shop, Natayyapalem, SHEELANAGAR, Vizag-12.

క్యూ కట్టిన మందుబాబులు





జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో డ్రైడే అమల్లోకి రాకముందు శుక్రవారం సాయంత్రం వైన్ షాపుల వద్ద మందుబాబులు భారీగా క్యూ కట్టారు. సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియడంతో ఎన్నికల నిబంధనల మేరకు అధికారులు మద్యం దుకాణాలను మూసివేసి సీల్ చేశారు. అవసరమైన మద్యాన్ని ముందుగానే కొనుగోలు చేసేందుకు ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో ప్రజలు రావడంతో వైన్ షాపుల వద్ద రద్దీ నెలకొంది. - ఫొటోలు : సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

సాక్షి విలేకరిపై దాడికి నిరసన



నిరసన చేస్తున్న జర్నలిస్టులు

బీచ్‌రోడ్డు : కర్నూలు జిల్లా ఆత్మకూరు సాక్షి రూరల్ విలేకరి సుబ్బారెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ విశాఖలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి, క్యాండిల్స్, ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాక్షి బ్యూరో చీఫ్ కే. రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా విశాఖలో కూడా విధి నిర్వహణలో ఉన్న విలేకరులపై తప్పుడు కేసులు పెట్టి తీవ్రంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం అంటే ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్లేనని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కేటీ రామునాయుడు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు బసనబోయిన ఆనందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో నగరంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

దాడిపై ఖండన

విశాఖ విద్య: సాక్షి ఆత్మకూరు రూరల్ రిపోర్టర్ సుబ్బారెడ్డిపై జరిగిన దాడిని వైఎస్సార్ సీపీ ఆర్‌టీఐ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జీలకర్ర నాగేంద్ర ,ఏయూ నిరుద్యోగ సంఘం నేత డా. సురేష్ మీనన్ ,విదసం కన్వీనర్ డా. బూసి వెంకటరావు ఖండించారు.

ఏపీయూడబ్ల్యూజే..

మహారాణిపేట: సాక్షి రిపోర్టర్‌పై దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా కమిటీ అధ్యక్షుడు కె. రాము, ప్రధాన కార్యదర్శి కె.చంద్రమోహన్, కోశాధికారి పరుశురాం,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆర్. రామచంద్రరావు డిమాండ్‌చేశారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, వీఐపీ రోడ్డు, విశాఖపట్నం – 530003.
మొబైల్ : 9831200669, 8939812123

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జీలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డ్ క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకొని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డ్ క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, గాజువాక (495900) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ భాగ్యలక్ష్మి అపరెల్స్ & వేర్‌హౌసింగ్ సర్వీసెస్, (అకౌంట్ నెం. 495900870000183, 495900EG00000014, 495900IB00000051, 495900IL00000060) పార్టనర్స్ : 1. శ్రీమతి పప్పాల భాగ్యలక్ష్మి, 2. శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ (మరణించినారు) ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె లీగల్ వారసులు : 1. పప్పాల భాగ్యలక్ష్మి, 2. పప్పాల మహాలక్ష్మి, 3. పప్పాల కృష్ణవేణి, 4. పప్పాల వెంకట కృష్ణ వరాహ నరసింహ మూర్తి. మెస్సర్స్ భాగ్యలక్ష్మి అపరెల్స్ & వేర్ హౌసింగ్ సర్వీసెస్, ప్లాట్ నెం.సి-1 సివిఫ్‌సి ఏరియా, ఎస్.నెం.201, అగనంపూడి, ఎపిఐఐసి, ఐఎల్‌ఎ, గాజువాక, విశాఖపట్నం – 530046. హామీదారులు: 1. శ్రీమతి పప్పాల భాగ్యలక్ష్మి, 2. శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ (మరణించినారు) (ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె లీగల్ వారసులు : 1. పప్పాల భాగ్యలక్ష్మి, 2. పప్పాల మహాలక్ష్మి, 3. పప్పాల కృష్ణవేణి, 4. పప్పాల వెంకట కృష్ణ వరాహ నరసింహ మూర్తి). 3. శ్రీమతి పి. మహాలక్ష్మి, 4. పి. కృష్ణవేణి, 5. పి. వెంకట నరసింహమూర్తి. డిమాండ్ నోటీసు తేది.14-10-2022 మరియు తేది.30.09.2026 నాటికి బకాయి రూ.1,22,51,673.33 పై + తేది.01-10-2026 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు మరియు వ్యయాలు (ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 20-12-2022. భౌతిక స్వాధీనతా తేది : 31-07-2024.

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ : 17-11-2026, మధ్యాహ్నం 3 గం॥ల లోపు

ఇ -వేలం తేది మరియు సమయం : 17-11-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు

విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, లేమర్తి అగ్రహారం, సర్వే నెం.219/1, డోర్ నెం.1-1-56 తో ప్లాటు నెం.76, విస్తీర్ణం 144.44 చ॥గ॥లు లేదా 120.77 చ॥మీ॥ల స్థలంలో క్రింది అంతస్తు నందు 1300 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు నందు 1300 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు నందు 1300 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ గారి పేరున కలదు. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.75, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.39, దక్షిణం : రోడ్డు.

రిజర్వు ధర : రూ.38.00 లక్షలు, బయానా (ఇఎమ్‌డి) : రూ.3.80 లక్షలు, బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి పద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://BAANKNET.COM ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.17-11-2026న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://BAANKNET.COM & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేది : 26-10-2026
ప్రదేశం : విశాఖపట్నం
సం/– అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

విశాఖ జీఎస్టీ, సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమిషనర్‌గా శ్రీధర్



సాక్షి, విశాఖపట్నం: జీఎస్టీ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ విశాఖపట్నం జోన్ చీఫ్ కమిషనర్‌గా ఎస్.శ్రీధర్‌ను నియమిస్తూ కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పదోన్నతిపై ఈ బాధ్యతలను చేపట్టనున్నారు. నవంబర్ 16న విధుల్లో చేరాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని రెవెన్యూ విభాగం స్పష్టం చేసింది.

89.98 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

మహారాణిపేట: ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. జిల్లాలో మొత్తం 1,56,132 మంది లబ్ధిదారులకు రూ.68.78 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రాత్రి 6 గంటల సమయానికి 1,40,492 మందికి (89.98 శాతం) పింఛన్లు అందించారు. వీరికి రూ.61.41 కోట్లు పంపిణీ చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీఏ, నగర పరిధిలో జీవీఎంసీ సిబ్బంది బయోమెట్రిక్ గుర్తింపు ద్వారా పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన పింఛన్లను నవంబర్ 2, 3 తేదీల్లో అందజేస్తామని డీఆర్‌డీఏ పీడీ లక్ష్మీపతి తెలిపారు.

విశాఖలో హ్యుందాయ్ బేయాన్ లాంచ్



బేయాన్ ఆవిష్కరణ

బీచ్‌రోడ్డు: హ్యుందాయ్ మోటార్ ఇండియా సరికొత్త ఐయూవీ హ్యుందాయ్ బేయాన్‌ను విశాఖలో లక్ష్మీ హ్యుందాయ్ ఆధ్వర్యంలో ఘనంగా లాంచ్ చేసింది. 'ఇంటెలిజెన్స్ దట్ మూవ్స్' ఫిలాసఫీతో రూపొందించిన ఈ వాహనం దేశవ్యాప్తంగా విడుదలైన సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ హ్యుందాయ్ సేల్స్ హెడ్ సోమనాథ్ లాల్ మాట్లాడుతూ.. బేయాన్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.9.99 లక్షల నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. హెచ్‌ఎక్స్–2 నుంచి హెచ్‌ఎక్స్–10 వరకు ఏడు వేరియంట్లలో అందుబాటులో ఉందన్నారు. రూ.11 వేలతో బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. పది ప్రాంతీయ భాషల్లో వాయిస్ కమాండ్స్, జెనరేటివ్ ఏఐ వాయిస్ అసిస్టెంట్, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, లెవల్–2 ఏడీఏఎస్, ఆరు ఎయిర్‌బ్యాగులు, 360 డిగ్రీల కెమెరా వంటి అధునాతన భద్రతా ఫీచర్లు ఇందులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో లక్ష్మీ హ్యుందాయ్ ఆపరేషన్స్ హెడ్ శ్రీనివాసన్, సిబ్బంది, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. బుకింగ్, టెస్ట్ డ్రైవ్ కోసం 7997999456 నంబరును సంప్రదించాలని తెలిపారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda 119
బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, 10-1-44/10 & 11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, వీఐపి రోడ్డు, హోటల్ ట్రైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర)
స్కాన్ చేయగలరు
నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 6(2) & 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు), తనఖాదారు(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తనఖా / ఛార్జ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటర్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/ సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం తేదీ & సమయం, ధరావత్తు & బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువున తెలుపబడినవి.

క్ర. సం	ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు Property ID - BARBKAKAR79804778	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయము	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల
1)	శ్రీ కాకరాల శ్రీనివాస్ చక్రవర్తి (ఋణగ్రహీత), తండ్రి: బుచ్చిరాజు కాకరాల, డోర్ నెం. 27-195/29, శ్రీ యదువంశీ కుటీర్, అప్పన్నపాలెం, వేపగుంట, పెందుర్తి, చింతల అగ్రహారం, విశాఖపట్నం –530047.	షెడ్యూల్–ఎ: విశాఖపట్నం జిల్లా మరియు గోపాలపట్నం సబ్ రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో, వేపగుంట గ్రామం, ఎస్.నెం. 107/పార్ట్ ఎల్ఆర్‌సి ఫీల్డ్ స్కెచ్ ప్రకారం ఎస్.నెం. 106, 107, 108 లోని అప్పన్నపాలెం వద్ద 600 చ॥గ॥లు లేదా 501.678 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 25 చ॥గ॥లు లేదా 20.90 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా భూమి ప్లాట్ విస్తీర్ణంతో గల శ్రీ యదువంశీ కుటీర్ మూడవ అంతస్తు నందు 1125 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం. 303 యావత్తు ఆస్తి. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: 33 అ॥ల॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: 33 అ॥ల॥ వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.5 యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: పీతల అప్పారావు మరియు ఇతరులకు చెందిన ఖాళీ స్థలం. కొలతలు: తూర్పు నుండి పడమర: 90'.0" లేదా 27.43 మీ॥లు, ఉత్తరం నుండి దక్షిణం: 60'.0" లేదా 18.28 మీ॥లు, మూడవ అంతస్తు నందు గల నివాస యూనిట్ నెం. 303 హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, దక్షిణం: ఫ్లాట్ నెం. 304, పడమర: లిఫ్ట్, వరండా ఆ తరువాత గల ఫ్లాట్ నెం. 302, ఉత్తరం: ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.	తేది 08.05.2023 నాటికి రూ.41,94,196.46/- + తేది 09.05.2023 నుండి అన్‌సర్వీస్డ్ వడ్డీ మరియు వర్తించని వడ్డీ, ఖర్చులు మరియు లీగల్ ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.	21.11.2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం : భౌతిక. ఆస్తులను తేది. 16.11.2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ. 35,55,000/- ధరావత్తు: రూ. 3,55,500/- బిడ్ పెంపుదల: రూ. 25,000/-

క్ర. సం	ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు Property ID - BARBPJA06728202	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయము	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల
2)	శ్రీమతి ముసినాడ సుమధుర (ఋణగ్రహీత), భర్త: ముసినాడ శ్రీనాథ్, డి.నెం. 49-26-22, ఫ్లాట్ నెం. 401, 4వ అంతస్తు, శ్రీ రామచంద్ర మృత్యుంజయ అపార్ట్‌మెంట్స్, జీవీఎంసీ స్కూల్ ప్రక్కన, మధురా నగర్, విశాఖపట్నం–530016. వేరొక చిరునామా: సర్వేనెం. 91/6, రాంపురం గ్రామం & పంచాయితీ, పెందుర్తి మండలం, విశాఖపట్నం–530051.	విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్ఓ పరిధి, పెందుర్తి మండలం, రాంపురం గ్రామం & పంచాయితీ, సర్వే నెం. 91/6, ఖాతా నెం. 241 లోని 107 చ॥గ॥లు లేదా 89.465 చ॥మీ॥ల స్థలం విస్తీర్ణంలో 686 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల క్రింది అంతస్తు & 686 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: కొణతాల నూకరాజు గారికి చెందిన స్థలం, దక్షిణం: 20 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర: చిల్లర వెంకట లక్ష్మణరావు గారికి చెందిన ఇల్లు, ఉత్తరం: ఇతరుల స్థలం, కొలతలు: తూర్పు వైపు : 36'.0" అ॥లు లేదా 10.97 మీ॥లు, దక్షిణం వైపు: 26'.9" అ॥లు లేదా 8.15 మీ॥లు, పడమర వైపు: 36'.0" అ॥లు లేదా 10.97 మీ॥లు., ఉత్తరం వైపు: 26'.9" అ॥లు లేదా 8.15 మీ॥లు.	రూ. 41,99,663/- + అన్‌సర్వీస్డ్ వడ్డీ రూ. 88,989.02/- + వర్తించని వడ్డీ రూ. 41,432.6/- + తేది 08.08.2024 నుండి వడ్డీ ప్లస్ లీగల్ ఛార్జీలు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.	26.11.2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం : భౌతిక. ఆస్తులను తేది. 20.11.2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ. 35,10,000/- ధరావత్తు: రూ. 3,51,000/- బిడ్ పెంపుదల: రూ. 25,000/-

అమ్మకం యొక్క పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://bankofbaroda.bank.in/e-auction నందలి సూచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com ను కూడా చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం. 0891-2576001, మొబైల్ నెం. 8790448777 ను సంప్రదించగలరు.

తేది: 29.10.2026, ప్రదేశం: విశాఖపట్నం
సం/– అధీకృత అధికారి, ROSAR BRANCH, బ్యాంక్ ఆఫ్ బరోడా

సాక్షి క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, MANDAPAKA GANESH, Resident of D.No.6-65-9, Sramika Nagar, Road No. 6/3, Nr. Saibaba Temple, Chinagantyada, Gajuwaka Post, Visakhapatnam - 530026. A.P. Now Changed my Wife Name from JETTI NAGALAKSHMI (Old Name) to MANDAPAKA LAKSHMI (New Name). Henceforth She will be called as MANDAPAKA LAKSHMI (New Name) for all purpose.

Real Estate

HOUSE FOR SALE
■ 5 BHK Villa for Sale, 350 Sq.Yds, G+2, West Facing @ Balayya Sastry Layout. Rs. 6.20 Cr. Ph : 95421 56666, 98660 71011 [V- 8410]

PLOT FOR SALE
■ 256.66 Sq.Yards VUDA Approved Plot for Sale @ Gidijala. Serious buyers only. Direct owners Ph : 63038 60480, 90632 56917 (WhatsApp only) [V- 15736]

TO-LET
■ 12,600 sft Building for Rent at Vizag Road Pendurthi, Suitable for Institutes, Schools, Colleges etc. Cont: 97009 15369, 99634 07888. [V- 3224]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 16008]

Wanted
■ ద్వారకానగర్‌లో బుక్ షాపులో పనిచేయుటకు 20–30 సం॥ వారు కావలెను. జీతం: 10k టైం: 10 AM to 8:30 PM. సంప్ర॥ 98662 68791 [V- 807806]
■ శ్రీ మేఘన మెడికల్స్ (SSP ప్రై॥లి॥) వైజాగ్ నందు పనిచేయుటకు సిస్టమ్ ఆపరేటర్స్, సీనియర్ సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. Time: 9AM to 9PM, ✆ 98822 96456, 88978 92953. [O- 802581]
■ వైజాగ్ షాపింగ్ మాల్ కొమ్మాది & సంపత్ వినాయక గుడి ఏరియా సెక్యూరిటీ గార్డ్స్, డ్యూ: 12 గం, జీ: 15000 PF+ESI, Q.10 th. వ:25-50, ✆ 8520977729, 8520977739 [B- 803483]
■ గాజువాకలో నూతనంగా ప్రారంభం కానున్న శుభమస్తు నందు పని చేయుటకు స్టోర్ మేనేజర్ HR మేనేజర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. 92487 01409. [NA-26855]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి.
మురళీనగర్, మాధవధార, NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90101 33346
డాబాగార్డెన్స్, జగదాంబ : 70759 89701
MVP కోలనీ, మద్దిలపాలెం : 90101 33346
గాజువాక : 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.525/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం